

ప్రతి స్త్రీ, పురుషుని శాస్త్ర ధ్యానం నుంచి

విముక్తుల్ని చేయండి

- బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 130 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (22-01-2023) | పేజీలు : 8

# రాష్ట్రాన్ని అడుక్కునే స్థితికి తీసుకొచ్చిన ఘనత వైసీపీది

- శవాలపై బొంగు పేలాలు ఏరుకొని తినే రాజకీయం వై.సీ.పీ. నాయకులది,
- కష్టార్జితాన్ని ప్రజలకు పంచే గొప్పగుణం పవన్ కళ్యాణ్‌ది
- జనసేన పాలనలో రాయలసీమ వలసలు ఆపుతాం
- కర్నూలు జిల్లా కార్యకర్తల సమావేశంలో పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



**కర్నూలు, (జనస్వరం) :** జాతికి అన్నం పెట్టిన అన్నపూర్ణగా పేరు గాంచిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ రోజు అప్పుల కోసం బ్యాంకుల దగ్గర పడిగాపులు కాస్తూ అడుక్కునే స్థితికి తీసుకొచ్చిన ఘనత "వై.సీ.పీ." ప్రభుత్వానికి దక్కుతుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు వెల్లడించారు. కర్నూలులో శనివారం జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో నాగబాబు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. శవాలపై పేలాలు ఏరుకొని తినే రాజకీయం వై.సి.పి. నాయకులది అయితే, తన కష్టార్జితాన్ని ప్రజలకు పంచే గొప్ప గుణం పవన్ కళ్యాణ్‌ది అని అన్నారు. అప్పుల రాష్ట్రంగా పేరు బడిన రాష్ట్రాన్ని పవన్ కళ్యాణ్. ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేసి పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలు జనసేన దగ్గర ఉన్నాయని.. ఉద్ఘాటించారు. రాయలసీమలో, ప్రత్యేకంగా కర్నూలు జిల్లాలో ఇటీవల వేల సంఖ్యలో ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోవడం చాలా బాధాకరమని, జనసేన అధికారంలోకి వచ్చాక వలస పోవాలనే ఆలోచన, అవసరం కూడా లేకుండా చేస్తామన్నారు. వందల సంఖ్యలో హాజరైన వీర మహిళలు, జనసైనికులు వై.సి.పీ. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల గురించి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు సమక్షంలో తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రతీ ఒక్కరి అభిప్రాయం, సమస్యలను విన్న అనంతరం నాగబాబు స్పందిస్తూ కర్నూలులో జరిగిన సమావేశం వివరాలు అన్నీ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అంతా సమన్వయంతో పని చేయాలని కోరారు.

**జనసేన ప్రభంజనం ఆపడం ఎవరి తరం కాదు..**

ఏ విధమైన వ్యక్తిగత లాభాపేక్ష ఆశించకుండా కేవలం ప్రజా ప్రయోజనాల కోసం పని చేయడానికి పవన్ కళ్యాణ్ నెలకొల్పిన జనసేన పార్టీ ప్రభంజనం ఆపడం ఎవరి తరం కాదు. వై.సి.పీ. ప్రభుత్వాన్ని గద్దె దింపి జనసేన పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే బాధ్యత వీర మహిళలు, జనసైనికులు తీసుకోవాలి. సలహా దారుల దగ్గర నుంచి భూ కబ్జాల దాకా న్యాయస్థానాలతో మొట్టికాయలు వేయించుకున్న ప్రభుత్వంగా వై.సి.పి. నిలిచిపోతుంది.

– కందుల దుర్గేశ్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు

**మనకు రక్షణగా వచ్చిన పవన్ కళ్యాణ్‌ని మనం కాపాడుకోవాలి**

మనకు రక్షణగా వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మనం కాపాడుకోవాలి. రాయలసీమ అనగానే ఫ్యాక్షన్ అనే పదాన్ని ప్రచారం చేసుకుంటున్న సంప్రదాయ రాజకీయ పార్టీలను ఇంటికి పంపి, జనసేన అధికారంలోకి వచ్చాక రాయలసీమ అంటే ప్రేమ, అభిమానం, ఐకమత్యం అని చేసి చూపిస్తాం.

– చిలకం మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**జనసైనికులు, వీర మహిళల పోరాటానికి వైసీపీ దిగి రావాల్సిందే..**

వీర మహిళల పోరాటానికి వైసీపీ తప్పనిసరిగా దిగి రావాల్సిందే. జన సైనికులు, వీర మహిళలు చేసే పోరాటానికి న్యాయపరంగా ఏవన్నా అడ్డంకులు ఏర్పడితే జనసేన లీగల్ సెల్ సహాయం ఉంటుంది. కార్యకర్తలు అంతా సమన్వయంతో పనిచేయాలి.

– యశస్వినీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసైనికులు,

**ఏపీకి కాబోతున్న ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

రాష్ట్రానికి కాబోతున్న ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని తెలిసి, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే తమ మూలాలు కదిలి పోతాయనే అభద్రతా భావంతో వై.సి.పి. నాయకులు జనసేనపై పవన్ కళ్యాణ్‌పై మాటల దాడి చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో జనసేన తప్ప వేరే మార్గం లేదు.

– కూసంపూడి శ్రీనివాస్, అధికార ప్రతినిధి.

**వీర మహిళలమంతా సంఘటితంగా పోరాడుదాం**

వైసీపీ అరాచక పరిపాలనకు స్వస్తి చెప్పి, జనసేన పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యంగా వీర మహిళలమంతా సంఘటితంగా పోరాటం చేయాలి.

– రాయపాటి అరుణ, అధికార ప్రతినిధి.

**క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన ఎప్పుడో గెలిచింది..**

క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన ఎప్పుడో గెలిచింది. రాష్ట్రంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన గుర్తొస్తోంది. అడిగితే విననప్పుడు పోరాడి సాధించుకోక తప్పదు.

– టీ.సీ. వరుణ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు

**ఓట్ల శాతం పెంపొందించడంపై దృష్టి పెట్టాలి...**

జనసైనికులు, వీర మహిళలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తూనే ఓట్ల శాతం పెంపొందించడంపై కూడా దృష్టి పెట్టాలి. విలాసవంతమైన జీవితాన్ని త్యజించి ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోవాలి. పోలింగ్ కేంద్రాలే లక్ష్యంగా జన సైనికులు, వీర మహిళలు పని చేయాలి.

– కళ్యాణ్ దిలీప్ సుంకర

**ప్రజాధనం దోచుకోవడమే వై.సీ.పీ. లక్ష్యం...**

ప్రజలు నమ్మి అప్పజెప్పిన బాధ్యతను అడ్డం పెట్టుకొని ప్రజాధనం దోచుకోవడమే లక్ష్యంగా వై.సి.పి. పని చేస్తోంది. ప్రభుత్వ ఆదాయంలో ప్రతి రోజు పది శాతం పాలకుల ఇంటికి తరలి వెళ్లిపోతోంది. ప్రజా సేవ కోసం కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకొని వచ్చిన పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.

– మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకులు

స్థానిక నాయకులు సురేష్, అర్షద్, రేఖ గౌడ్, హసీనా, పవన్ కుమార్, ఆయా నియోజకవర్గాల బాధ్యులు, జనసేన ప్రోగ్రామ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి యడవల్లి విశ్వనాథ్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు సమావేశం నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారు. రవికుమార్, మల్లప్ప, వెంకప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ - వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం'పై జనసేన చర్చాగోష్టి

**25వ తేదీన మంగళగిరి జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం వేదికగా...**

**మంగళగిరి, (జనస్వరం) :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధి కోసం 2013లో సబ్ ప్లాన్ చట్టం చేసి దేశంలో మిగిలిన రాష్ట్రాలకు మార్గదర్శనం చేశారు. జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ శాఖల్లో నిధులు కేటాయించి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి చేయూతను ఇవ్వాలన్నదే చట్టం ఉద్దేశం. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలులో అంతులేని నిర్లక్ష్యాన్ని కనబరుస్తోంది. ఇందుకు సంబంధించిన నిధులను ఇతరత్రా పథకాలకు మళ్లిస్తున్నారు. ఈ నెల 23వ తేదీతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 10 సంవత్సరాల కాల పరిమితి ముగుస్తోంది. ఈ క్రమంలో 'ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ - వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం' అనే అంశంపై జనసేన పార్టీ చర్చా గోష్ఠి నిర్వహించనుంది. ఈ నెల 25వ తేదీన మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 11గం. నుంచి చర్చా కార్యక్రమం మొదలవుతుంది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, పార్టీ నాయకుడు, విశ్రాంత ఐ.ఏ.ఎస్.అధికారి డి.వరప్రసాద్ ఈ చర్చా గోష్ఠికి నేతృత్వం వహిస్తారు.


వివరాలు 4 లో ...

## 24న కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలు దర్శించనున్న పవన్ కళ్యాణ్

**వారాహికి సంప్రదాయ పూజ**

**తెలంగాణ, (జనస్వరం) :** ఈ నెల 24వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించి ఆలయ సన్నిధిలో 'వారాహి' వాహనానికి సంప్రదాయ పూజ జరపాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. 2009లో ఎన్నికల ప్రచారం కోసం ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు అత్యంత శక్తివంతమైన విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురికాగా కొండగట్టు ఆంజనేయస్వామి కటాక్షంతోనే ప్రమాదం నుంచి బయటపడినట్లు పవన్ కళ్యాణ్ ప్రగాఢంగా విశ్వసిస్తారు. అందువల్ల ఆయన తలపెట్టే అతి ముఖ్యమైన కార్యక్రమాలు కొండగట్టు ఆలయం నుంచి ప్రారంభించడం శుభసూచకంగా భావిస్తారు. రాజకీయ క్షేత్ర పర్యటనల కోసం రూపొందించిన 'వారాహి' వాహనాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. పూజా కార్యక్రమం అనంతరం తెలంగాణకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం అవుతారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం, చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించి దిశా నిర్దేశం చేస్తారు. కాగా ఇదే రోజున అనుష్టుప్ నారసింహ యాత్ర (32 నారసింహ క్షేత్రాల సందర్భం) ను ప్రారంభించాలని

వివరాలు 4 లో ...



## ఎడిటోరియల్


# ఓటు వేయాలా ? వద్దా ? అని ఆలోచించొద్దు !!!

ఓటు వేయాలా ? వొద్దా అని ఆలోచించొద్దు.. అవి "ఎన్నిక"లు. అని అన్నారు ఒక ప్రఖ్యాత వక్త. " ఓటు అనేది ప్రతీ పౌరుడి హక్కు. మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడే బాధ్యత మనదే" అని హిల్లరీ క్లింటన్ చెప్తారు. బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తిని పొంది, సొంత రాజ్యాంగాన్ని జాతికి అంకితం ఇచ్చుకున్న తరువాత 1951 ప్రజల పాతినిధ్య చట్టం నుండి ఓటు హక్కును మనకు అందించారు. మనదేశం లో 1950 నుండి ఎన్నికల సంఘం ఏర్పాటయింది. దేశ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటుహక్కును కల్పించారు. ఓటు ద్వారా తమను పరిపాలించే నాయకులను పౌరులు ఎన్నుకునే ప్రక్రియే "ఎన్నికలు". దీనిలో ఓటు వేసే పౌరులనే "ఓటర్లు" అనడం పరిపాటి.1951 నుండి ఎన్నో సార్లు ఎన్నికలు జరిగాయి. 2011 నుండి మాత్రమే మనదేశంలో "ఓటరు దినోత్సవం" జరుపుకుంటున్నాము. 2011 జనవరి 25, అప్పటి మన దేశ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు వినియోగాన్ని, ఓటు విలువను, ప్రాముఖ్యతను, ఓటు పొందే క్రమాన్ని ప్రజలలో అవగాహన తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశం. నేడు 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు వేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా గుర్తింపు పొందాలి." ఓటరుగా గర్వపడండి. ఓటు వేయడానికి సిద్ధమవ్వండి అని ఎన్నికల సంఘం నినాదమిస్తుంది. ఓటరుగా గర్వపడటం అంటే? చాణక్య నీతి శాస్త్రం ప్రకారం కోపం, గర్వం ఎవరికి ఎక్కువగా ఉంటాయి అంటే.. నిజాయితీగా ఉండే మనుషులకు అని చెప్తాడు. ఓటరు గర్వపడే లాగా ఉండాలంటే మరి నీతిగా ఓటు వేయాల్సిందే. "నీతి" గా ఓటు వేయడం అంటే ? ఈ రోజున దేశంలో కులానికి ఒక పార్టీ. మతానికి ఒక పార్టీ, భాషకు ఒక పార్టీ, ప్రాంతానికి ఒక పార్టీ, ఇలా వాట్సప్ గ్రూప్స్ మాదిరి పార్టీలు పెట్టుకుంటున్నారు. ఇవన్నీ.. దేశానికి మంచి నాయకులను, మంచి పాలనను అందిస్తున్నాయా? అని విశ్లేషించే ముందు భారతీయ మొట్ట మొదటి ఓటరు గురించి ఓటరు దినోత్సవం నాడు ఒకసారి తెల్సుకుందాం. కొంచం స్ఫూర్తిని పొందుదాం. మనదేశ మొట్ట మొదటి ఓటరు శ్యామ్ శరన్ నేగి. 1917లో పుట్టి హిమాచల్ ప్రదేశ్‌లో టీచర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ దేశానికి మొట్టమొదటి సారి జరిగిన జనరల్ ఎన్నికలలో ఓటు వేసిన నేగీ. 1917లో పుట్టాడు. 1947లో మనకి స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చిన 4 ఏళ్లకి ఎలక్షన్స్ జరిగాయి. తను చనిపోయే నాటికి 2022 నవంబర్ 5కి 34 సార్లు జరిగిన ఎన్నికలలో ఆయన ఓటు వేశారు. 105 సంవత్సరాల వయస్సులో కూడా. తన మొదటి ఓటు వేసే నాటికి ఆయన వయస్సు కూడా 34 సంవత్సరాలు కావడం గమనార్హం. కురు వృద్ధ వయస్సులో కూడా ఓటు హక్కును వినియోగించుకున్న భారత దేశ విలువైన ఓటరు తను. ఓటు విలువ తెలిసిన పౌరుడు తను. 105 వయస్సులో కూడా ఓటు వేయాల్సిన అవసరం ఏముంది ప్రస్తుత దేశ పౌరులు ఓటుకు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి, పోటీ చేసిన అభ్యర్థి ఒకే కులస్తుడు ఐతోనో, ఇలా ఏదొక నజరానా ఉంటే తప్ప ఓటు వేయని దుస్తితి ఏర్పడింది. నీతిగా ఓటు వేయడం, నిస్వార్థంగా రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేసే నాయకులను ఎన్నుకోవడానికి మనం ఓటు వేస్తున్నామా?

ఓటు "విలువ" వేలల్లో చూస్తున్న పౌరులు, కుల, మత, లింగ, జాతి, ప్రాంత, భాష విభేదాలతో ఓటు వేసినంత కాలం కామన్ మాన్‌గానే మిగిలిపోతాము. ఒక టీ వాల ప్రధాన మంత్రి అయ్యాడంటే అది ప్రజాస్వామ్యంలో మార్పు, ఓటరు తీర్పు అనుకున్నాం. కానీ "వాల" వెనుక ఒక మత పరమైన సంస్థ, అపర కుబేరుడు హస్తం ఉన్నాయి అనీ తెలిశాక.. ఓటరు మళ్ళీ మోసపోయాడు. ఎవరిని నమ్మాలి? ఏం చూసి ఓటు వేయాలి? మనదేశం ఏమైపోతుందో? ఆలోచించే సమయం పౌరుడికి లేదు. అలా అని సంపాదించుకునే పనులు లేవు. ఉద్యోగాలు, వ్యవసాయం, సంక్షేమం, స్వేచ్ఛ, ఆడవారికి రక్షణ, ఇవన్నీ పురోగతి దిశగా ఉన్నాయా? స్వార్ధం తప్ప, దేశ సేవ, దేశ భక్తి, నాయకులలో కనపడుతున్నాయా? మనిషికి కష్టం వొస్తే.. నష్టం కలిగితే.. అన్యాయం జరిగితే.. పోలీస్ స్టేషన్‌కి, అధికారుల దగ్గర కి వెళ్ళడం మానేసి, పొలిటికల్ లీడర్ దగ్గర కి పోయి, కులం పేరు చెప్పి.. పనులు జరిపించుకునేకు సంస్కారంతో నేడు దేశ ప్రజలు బతుకుతున్నారు తప్ప, నేను నీతిగా.. డబ్బు తీసుకోకు ండా, కులం చూడకుండా, నిస్వార్థంతో, కేవలం జాతి మనుగడకు, అభివృద్ధికి, మాత్రమే ఓటు వేసాను అనే ఓటరు నేడు మన దేశంలో ఉన్నాడా? ఓటు విలువ చాటి చెప్పకుండా.. ఓటు హక్కుని ఇచ్చి, ఓటరు దినోత్సవం పేరుతో ఓటర్లలో ఉత్తేజాన్ని నింపుటకు ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడతారు. ఇలాంటి ఉపయోగకర కార్యక్రమాలు కూడా వ్యతిరేక పార్టీ మొదలు పెట్టినవి, అధికార పార్టీలు ఆచరించవు. ఒక ప్రభుత్వం పెట్టిన పథకం ఇంకో ప్రభుత్వం కొనసాగించదు. ఇది మన దేశకర్మ. మన ఓటుకు పట్టిన పీడ. ఇలాంటి నాయకులను మనం ఎన్నుకుంటున్నాము. ఇప్పటి జాతీయ ఓటరు దినోత్సవం నేడు నీలో మార్పు తేవాలి? నిస్వార్థా నికి నువ్వు ఓటు వేయాలి. నీ ఓటుకు నీ దేశ అభవృద్దే విలువ కట్టాలి. ఇదే నేటి నీ నినాదం కావాలి. నీ "ఎన్నిక" ఎవరిని? ఎందుకు? అనేది ఓటు పోటుతో నిరూపించు. జై హింద్.

రచన : కల్పన మధిర

కలం : రత్నమణి హారం



# ప్రతిపక్షాల గొంతును నొక్కడానికే జీవో నెం1

**- ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు**



**ఏలూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతిపక్షాల గొంతును నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం1 ని తీసుకొచ్చిందని ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈ చీకటి జీవో కి నిరసనగా శనివారం భోగిమంటలో జీవో నెం1 పత్రాలను తగులు పెట్టి జనసైనికులు నిరసన తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో జనసేనపార్టీ నాయకులు వీరంకి పండు ఆధ్వర్యంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ అందరికీ భోగభాగ్యాలు అందించాలని భగవంతుని కోరుకుంటూ అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించి రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద దృష్టి పెట్టాలని ఇటువంటి చీకటి జీవోలను తీసుకువచ్చి ప్రజల హక్కులను హరించడం సరైన విధానం కాదని, రెడ్డిఅప్పలనాయుడు హెచ్చరించారు. అనంతరం జూట్ మిల్ ఫ్లై ఓవర్ కింద వామపక్ష నాయకులతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం.1కు నిరశనగా ధర్నా కార్యక్రమం లోపాల్గొన్నారు.. ప్రజాస్వామ్యాన్ని ప్రజా గొంతుని ప్రజా స్వేచ్ఛను ప్రజల భావజాలాన్ని హరించేటట్టు దుర్మార్గమైన అటువంటి జీవో నెంబర్ 1 తీసుకువచ్చి, ప్రజలు ఎవరూ కూడా వారి యొక్క మనోభావాలను ప్రజలు వారి సమస్యలు గానీ ప్రజల స్వేచ్ఛను లేకుండా హరించేటటువంటి దుర్మార్గమైన జీవో నెంబర్ వన్ ని తక్షణమే రద్దు చేయాలని, జనసేన పార్టీ తరఫున అఖిలపక్ష ఆధ్వర్యంలో భోగి రోజున జీవో నెంబర్ 1ని వేసి ధర్నా చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ పార్టీకి సంబంధించినటువంటి 1961 లో ఈ జీవో ఉంది, అంటే తర్వాత వచ్చినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మీరు తీసి వేశారా ? ఇప్పటివరకు పెద్ద పెద్ద భారీ బహిరంగ సభలకు పాదయాత్రలకు పోలీసులకు పర్మిషన్ ఇస్తున్నారని కొత్తగా జీఓ తీసుకురావాల్సిన పరిస్థితి అవసరం ఏముంది అని ప్రశ్నించారు. ప్రజలు రోడ్డు మీదకు రాకూడదు నడవకూడదు అనే మీరు ఎంతమంది మీ మీటింగ్ కి వచ్చారు ఎంతమంది మీ ఉద్యమానికి అనుమతినిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు పర్మిషన్ ఇస్తేనే మీటింగ్ పెట్టాలి మేం ఊ అంటే మీటింగ్ పెట్టాలి లేకపోతే మీరు రోడ్డు మీద తిరిగినటువంటి స్వేచ్ఛ లేదన్నటువంటి ఒక దొంగ జీవోని జీవో నెం.1 తీసుకువచ్చారన్నారు. దోపిడీదారులు తీసుకొచ్చినటువంటి జీవో నెం.1నీ జనసేనపార్టీ వామపక్షాలు ఖండిస్తున్నాయన్నారు. జీవో రద్దు చేసేంతవరకు ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు పాలుపంచుకొని ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, రాపర్తి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గంలో జనసేనపార్టీలోకి చేరికలు



**ధర్మవరం (జనస్వరం) :** మకర సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి తన స్వగృహంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం చిలకొండయపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు చేరడం జరిగింది. అరవేటి దామోదర్, తిమ్మంపల్లి కార్తీక్, దాసగానిపల్లి నారాయణప్ప, దాసగానిపల్లి నారాయణస్వామి, దాసగానిపల్లి శంకరప్ప, దాసగానిపల్లి శివకుమార్, దాసగానిపల్లి పుల్లన్న, దాసగానిపల్లి దామోదర్, ధర్మవరం మండలం మాలగుంట్లపల్లి గ్రామానికి చెందిన 3 కుటుంబాలు దేరెంగుల సురి, ఏరికిల అదెప్ప, పూజారి శంకర్ తదితరులు చేరారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**పెందుర్తి, (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, నరవ గ్రామంలో స్థానిక నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ అధ్యక్షతన జనసేనపార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే సంక్రాంతి సంబరాలులో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు, పిల్లలకు సంగీతం పోటీలు, భరతనాట్యం, పిల్లల వేషధారణ, వంటి కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీర మహిళలు పిన్నంటి పార్వతి, కర్రీ మౌనిక, వబ్బిన మీనాక్షి పాల్గొన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి నరవ గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రోజురోజుకీ గ్రామ ప్రజల నుంచి మహిళ నుంచి మాపై చూపిన అభిమానం పెరుగుతూ వస్తుందని ఇంత చక్కనైన కార్యక్రమం ఏర్పాటు చేయాలంటే దీని వెనకాల ఎంతో మంది జనసైనికులు కష్టం ఉందని వారందరికీ నా యొక్క ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. పిల్లలు చక్కనైన సంగీతమైన స్వరాలతో మమ్మల్ని అలరింప చేశారు. ఆరాధన చిల్డ్రన్స్ హెూమ్ నృత్యాలతో మమ్మల్ని ఆకట్టుకున్నారని వారి గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము, జనసేన పార్టీ అంటే గ్రామంలో ప్రతి కార్యక్రమానికి మా మద్దతు ఉంటుందని గ్రామ అభివృద్ధిలో మా భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని పవన్ కళ్యాణ్ నాలుగో సిద్ధాంతమైన సంస్కృతులను కాపాడే సమాజంలో భాగంగా ఈ సంబరాలు ప్రతి యేటా జరుపుతామని మా యొక్క కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్య అతిథులు పిన్నంటి పార్వతి మాట్లాడుతూ ముగ్గుల పోటీలో విజేతలు నిర్ణయించడం చాలా కష్టతరమైన పని అయిందని ప్రతి మహిళ పోటాపోటీగా ముగ్గులు వేయడం జరిగిందని చిన్నచిన్న విషయాలు పరిగణన తీసుకొని మొదట రెండవ మూడవ విజేతలుగా నిర్ణయించామని ఇక్కడికి విచ్చేసిన మహిళలందరికీ కూడా విజేతలుగా నిర్ణయించి బహుమతులు ఇవ్వడం చాలా ఆనందదాయకమని ఈ గ్రామంలో ప్రతి సమస్యపై శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ గళం వినిపిస్తుందని, మొదటి బహుమతిగా గెలిచిన రేవతికి రెండో బహుమతి గెలిచిన లీల కుమారికి మూడో బహుమతి గెలిచిన లక్ష్మీకి అభినందనలు తెలియజేసుకుంటామని మాట్లాడడం జరిగింది. కర్రీ మౌనిక మాట్లాడుతూ ముగ్గులు పోటీతో పాటు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా ఆలోచించబడిన విషయమని, ఇదే స్ఫూర్తి అన్ని గ్రామాల్లో కూడా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసుకుంటే గ్రామాలలో ఒక మంచి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని ఇంత మంచి ఆలోచన ఉన్న జనసేన పార్టీకి ఈ యొక్క సంస్కృతి కార్యక్రమాలు గురువులైనటువంటి గంతకూరు విజయకి ఆరాధన చిల్డ్రన్ హెూమం అమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని మాట్లాడం జరిగింది. వబ్బిన మీనాక్షి మాట్లాడుతూ మా నరవ గ్రామంలో నాలుగోసారి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందదాయకమని ఇందులో పాల్గొన్న ప్రతి మహిళకు, గెటప్స్ వేసుకొని వచ్చిన చిన్న పిల్లలకు, సంస్కృతి కార్యక్రమాలు వేసిన పిల్లలకు అభినందనలు తెలియజేసుకుంటున్నానని, ఈ కార్యక్రమాల్లో మేము గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారి తల్లి దండ్రులకు సన్మానం చేయడం మంచి విషయంగా పరిగణిస్తున్నామని, అరకొర విద్యా వ్యవస్థలు ఉన్న గవర్నమెంట్ స్కూల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి సమాజానికి తెలియజేయడానికి ఇటువంటి సంబరాల్లో ఉపయోగపడుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని వారికి వారి తల్లిదండ్రులకు కూడా నా అభినందనలు తెలియజేసుకుంటూ ప్రతి ఏటా మీరు ఇదే విధంగా జనసేన పార్టీని సపోర్ట్ చేసినట్లయితే ఇంతకన్నా వైభవంగా జనసేన పార్టీని ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకుందామని దీనికి సహకరించిన జనసైనికులకు వీర మహిళలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాయుడు, బొబ్బర శ్రీను, గవర శీను, పట్నాల శివ, బొండాల రవికిరణ్ జనసైనికులు పాల్గొన్నారు.



## నారీస్వరం

# ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల జీతాల వెతలు

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ తీరుపై గవర్నర్ కలిసి తమ ఆవేదనని వ్యక్తం చేసుకోవడం ఇదే మొదటిసారి. కొన్ని నెలలుగా తమకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్న విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఫిర్యాదు చేయటం ఈ ప్రభుత్వ సమర్థతకు తార్కాణం, మాటలు ప్రచారాలు తప్ప పని తీరులో అట్టడగు స్థాయి లో కనీసం జీతాలు, పింఛన్‌లు, పొదుపు రుణాల చెల్లింపులో తీవ్రమైన జాప్యం చేస్తూ ఉద్యోగులను ఆర్థికపరమైన ఇబ్బందులకు గురిచేస్తూ వుంది ఈ ప్రభుత్వం. ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు ఇంకా ఎన్నో విషయాలను గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు పెన్షన్ దారులకు అత్యవసర ప్రతిపాదికతన రాజ్యాంగం మనకు ఇచ్చిన “ఆర్టికల్ 309” అమలులోకి తెచ్చి తమను ఆదుకోవాలని కోరుతూ, ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్, పింఛనుదారులకు ప్రతి 6 నెలలకు ఒకసారి డియర్‌నెస్ రిలీఫ్ వంటి ఆర్థిక ప్రయోజనాలు కూడా చెల్లించట్లేదని, జూలై 1వ తేది 2018 నుండి డియర్‌నెస్ అలవెన్స్/డియర్‌నెస్ రిలీఫ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి, వేతన సవరణల ద్వారా వచ్చిన వేతన ప్రయోజనాలు కూడా చెల్లించలేదని, పదవీ విరమణ సమయంలో చెల్లించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని, కొత్త పెన్షన్ స్కీమ్ ద్వారా ఉద్యోగుల నుండి మినహాయించబడిన విరాళాలు డిపాజిట్ చేయట్లేదు, ప్రభుత్వం నుండి రావాల్సిన వాటా కూడా మార్చి 2022 నుండి పీఆర్ఏఎన్ ఖాతాలలో జమ చేయబడలేదని, ప్రభుత్వ ఉద్యోగుల భవిష్య నిధి (జీపీఎఫ్ (ఖాతాల నుండి వారి సమ్మతి లేకుండా వారి జీపీఎఫ్ ఖాతాల నుండి మొత్తం రూ.413.73 కోట్ల ఉపసంహరణలు 68,020 మంది ఉద్యోగులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, కారణాలను చెప్పకుండా ఈ అనధికార, చట్టవిరుద్ధమైన చర్యను 2 సంవత్సరాలు గా అంటే 2021, 2022 ప్రభుత్వ ఖజానాకు తరలించంచటం “కంచే చేను ని మేసేసినట్లు’ ప్రభుత్వ దోపిడీకి, మోసానికి ఉద్యోగులు బలయ్యారని, ఉపసంహరించుకున్న రూ.413.73 కోట్ల రూపాయల మొత్తాన్ని ఇప్పటి వరకు ఉద్యోగుల ఖాతాలలో జమ చేయని దివాలా కోరు ప్రభుత్వం అని, వివిధ శాఖల ఉద్యోగులు, పెన్షనర్ల క్లెయిమ్‌ల చెల్లింపులు దాదాపు రూ.10,000 కోట్ల నుండి రూ.12,000 కోట్ల బకాయిలు పేరుకుపోయి వున్నాయని ఎన్నిసార్లు మంజూరు పత్రాలు దాఖలు చేసినా ఫైనాన్స్, ట్రెజరీ, సీఎఫ్ఎంఎస్ విభాగాల అధికారులు ఆర్టీఐ చట్టం కింద కూడా ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదంటే ఈ ప్రభుత్వం తప్పులను కప్పిపుచ్చడానికి వివిధ శాఖలు తమ వంతు సహకారం అందిస్తున్నట్లే. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల నుండి ఖజానాకు తరలించిన అధికారులపై చర్యలూ లేవు, అధికారులు ప్రభుత్వ అవినీతికి కొమ్ము కాస్తున్నట్లే అని గవర్నర్‌కి తెలియజేసారంటే ఎన్ని సార్లు ప్రభుత్వాధికారులను కలిసే ప్రయత్నం చేసినా అధికారులు, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం లేదని ఇదిలాగే కొనసాగితే, ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఏప్రిల్ నుంచి ఆందోళనను ఉధృతం చేయాలని ఏపీజీఈఏ నిర్ణయం తీసుకున్నారు, ఉద్యోగ సంఘాల నాయకులు తమ డిమాండ్లు న్యాయమైనవని, ప్రతినెలా 1వ తేదీన జీతాలు, పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి, మాట తప్పిన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులే గుణపాఠం నేర్పుతారు. ఏటా జనవరి ఒకటో తారీఖున భారీ ఎత్తులో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన మన ముఖ్యమంత్రి గారు ,ఏదో మొక్కుబడికి అరకొర పోస్టులు విడుదల చేసి జాబ్ క్యాలెండర్ అని నమ్మపలుకుతున్నారు. ఉన్న 60 వేల మంది ప్రభుత్వాలకు సరైన జీతాలు ఇవ్వలేక, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టి, అమ్మ ఒడి అని, విద్యా దీవెనలనీ తాయిలాలు ప్రకటించే ముఖ్యమంత్రి అటు ఉద్యోగాలు ఇవ్వక, ఇటు జీతాలు ఇవ్వలేక రాష్ట్రాన్ని అగమ్య గోచరంగా తయారు చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి మేల్కొని ఉద్యోగుల జీతాల పట్ల, చెల్లించవలసిన బకాయిలు, భవిష్య నిధి నుండి తరలించిన వందల కోట్ల రూపాయలను, తగు శ్రద్ధ వహించి సరైన సమయానికి చెల్లింపు చేస్తే అప్రతిష్ట పాలు కాకుండా ఉంటారు. లేదా అసమర్థ పాలకుడిగా చరిత్రలో నిలిచిపోతారు.

- నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ - వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం'పై జనసేన చర్చాగోష్టి

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వారి అభ్యున్నతి అంశాలపై సాధికారత ఉన్న మేధావులు ఈ చర్చకు హాజరై తమ పరిశీలనలను, అభిప్రాయాలను తెలియచేస్తారు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పార్టీ నాయకులు పాల్గొంటారు. ఉప ప్రణాళిక చట్టం ముఖ్యోద్దేశం కార్యరూపం దాల్చాలంటే రాష్ట్రంలో ఎంత పకడ్బందీగా అమలు చేయాలి, వాస్తవంలో వైసీపీ ప్రభుత్వం ఏం చేస్తుంది, ఈ ఉప ప్రణాళిక అమలుపై జనసేన పార్టీ విధానం ఏమిటనేది ఈ సందర్భంగా తెలియచేస్తారు.

## 24న కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలు దర్శించనున్న పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ సంకల్పించారు. ఈ యాత్రకు ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నారసింహ క్షేత్రంలో పూజలు జరిపి శ్రీకారం చుడతారు. ఆ క్రమంలో మిగిలిన 31 నారసింహ క్షేత్రాలను సందర్శిస్తారు.

# ఎస్.సి, ఎస్.టి శాశ్వత చట్టం ఏర్పాటు చేయాలి

### సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి పెంచాలి
### జనసేన నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం (జనస్వరం) :** ఎస్.సి, ఎస్.టి. శాశ్వత చట్టం ఏర్పాటు చేయాలని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితిని పెంచాలని, జనసేన పార్టీ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఆదాడ మోహనరావు శుక్రవారం ఉదయం డి.అర్.ఓ. గణపతిరావు కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనుల సమాగ్రాభివృద్ధే లక్ష్యంగా 2012 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మూడు రోజులపాటు ప్రత్యేకంగా చర్చించి ఏకగ్రీవంగా రూపొందించిన ఎస్సి, ఎస్టీ, సబ్ ప్లాన్ ప్రణాళిక కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం చట్టం 2013 పేరున పది సంత్సరాలపాటు నాటి రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో రూపొందించారు. దళితులకు, గిరిజనులకు ప్రత్యేక స్మశాన వాటిక స్థలం కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి ఈ నెల 23 వ తేదీన ముగియడంతో కాల పరిమితి పెంచాలని వినతి పత్రం అందజేశారు. సబ్ ప్లాన్ చట్టానికి బలపరచాల్సిన అంశా లను కూడా వినతిపత్రం జతచేసామని, దళితుల, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ నాయకులు ఆర్. ఈశ్వర రావు, వై.భాస్కరరావు, కె.వరలక్ష్మి, టి. కళ, అర్. నాగమణి పాల్గొన్నారు.

# ముస్లిం ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక చేయూత



**నకరికల్లు (జనస్వరం) :** మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన షేక్ బాషా షేక్ బేగం దంపతులు గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండగా వారి కుమార్తె షేక్ హసీనాకి వివాహం నిశ్చయం అయింది. వారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మీ, నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావుకి తెలియజేయగా ఆయన ఆర్థికంగా సాయమందించి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, దూళిపాల దళిత నాయకుడు చిలకా సత్యం, రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వర, షేక్ జానీ పీర్, నకరికల్లు మండలం జాయింట్ సెక్రెటరీ సతకల ఏడుకొండలు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సాయం



**సత్తెనపల్లి, (జనస్వరం) :** సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన వొడి చర్ల వెంకట శివరాం విద్యలో బాగా రాణిస్తూ ఉండగా ఆర్థికంగా వెనుకబాటుతో ఇబ్బందులకు గురవుతున్నారని, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య సత్తెనపల్లి నియోజవర్గం జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావుకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఆయన స్పందిస్తు ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు కారణం కాకూడదనే ఉద్దేశంతో ఆ విద్యార్థి చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయనికైన తాను సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండలం వైస్ ప్రెసిడెంట్ బత్తుల హనుమంతరావు, సత్తెనపల్లి రూలర్ మండలం అధ్యక్షుడు నాదెళ్ల నాగేశ్వరావు, ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు సిరిగిరి పవను, షేక్ జానీ పీర్, షేక్ సైదా, జనసైనికులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్న వైసీపీ ప్రభుత్వం



**పెందుర్తి (జనస్వరం) :** 88వ వార్డ్, నరవ గ్రామంలో సుమారు 250 కుటుంబాలకు రేషన్ బియ్యం, సరుకులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని బాధిత కుటుంబాలు తరపున జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినత పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీకాంత్ గారు మీడియా తో మాట్లాడుతూ నరవ గ్రామంలో ప్రతినెల రేషన్ సరుకులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బంది పెడుతుందని, ఈ నెలలో సుమారు 250 కుటుంబాలకు టైం అయిపోయింది కావున మీకు రేషన్ సరఫరా చేయలేమని కుంటి సాకులు చెబుతూ, ప్రభుత్వ ఉద్యోగుల మధ్య అవగాహన లేకపోవడం వలన ప్రతినెల ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఒక్కొక్కసారి రేషన్ బియ్యం సరిపడినంత రావడం లేదని, మరొక్కసారి బియ్యం సరఫరా చేసే వాహనం ఉద్యోగులు అందుబాటులో లేరని, సర్వర్ డౌన్ గా ఉంది పనిచేయడం లేదని, డేట్ అయిపోయింది సర్వర్ పనిచేయదు అని కొంటె సాకులతో ప్రజలను ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ నూతన విధానం వలన ప్రజలుఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఈ రేషన్ సరుకులు తీసుకోవడం కోసం పడిగాపులు కాస్తూ అర్ధరాత్రి సమయంలో కూడా రేషన్ బియ్యం తీసుకుంటున్నారన్నారు. ఈనెల సుమారు 250 కుటుంబాలకు ఉద్యోగస్తుల మధ్య సఖ్యత లేకపోవడం వలన బియ్యం సరఫరా జరగలేదని వీటిపై ఆధారపడి జీవనం గడుపుతున్న పేద ప్రజలకు ఏవిధంగా బతకాలని ఆగ్రహించారు. ఉన్నతాధికారులకు తెలియజేసిన వారు నుంచి ఏటువంటి స్పందన లేదని, వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అదీప్ రాజు కార్పొరేటర్ ముత్యాల నాయుడు స్పందించి పేద ప్రజలకు బియ్యం సరఫరా అయ్యేలాగా కృషి చేయాలని, మీడియా ప్రతినిధులు కూడా ఈ సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మిగిలిన కుటుంబాలకు న్యాయం జరిగేలాగా సహకరించాలని కోరడం జరిగింది. స్థానిక వీఆర్వో శంకర్రావు వివరణ ఇస్తూ 250 కుటుంబాలకు రేషన్ ఇవ్వాల్సి ఉంది, చివరి తేదీ అయిపోవడం వల్ల సరఫరా చేయలేకపోయామని, రెండు రోజులు సర్వర్ పని చేయలేదని, రెండు రోజులు మాకు రావాల్సిన బియ్యం రాలేకపోవడం వల్ల సరఫరా చేయలేదని, మాకు ఈ సమస్య ప్రతినెల వస్తుందని ఉన్నతాధికారులు కు ఈ సమస్యను తెలియజేశామని వివరణ ఇవ్వడం జరిగింది. బాధిత మహిళలు మాట్లాడుతూ రేషన్ బియ్యం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేము ఏ విధంగా బతకాలని, ఈ సమస్య ప్రతినెల మా గ్రామంలో ఏదో ఒక క్లస్టర్ లో ఉన్న ప్రజలు కు ఈ సమస్య వస్తుంది, మూడు నెలల క్రితం కూడా ఇదే సమస్యపై మేము పోరాటం చేస్తే మాకు రేషన్ బియ్యం ఇవ్వడం జరిగింది అని, రేషన్ ఏ సమయంలో సరఫరా చేస్తారో కూడా మాకు తెలియడం లేదని దీనికోసం పనులు మానుకొని పడిగాపులు కాయవలసి వస్తుందని, పాత పద్ధతే మాకు సౌకర్యవంతంగా ఉంటుందని, మాకు రేషన్ బియ్యం లేకపోతే మా కుటుంబం ఈనెల ఏ విధంగా మేము బతకాలని ఓట్లు కోసం ఈ నాయకులు వస్తారే ఈ సమస్య పై ఎందుకు నాయకులు రావడం లేదు అని, ఈరోజు జనసేన పార్టీ ఉంది కాబట్టి మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు, మూడు నెలల క్రితం కూడా మాకు జనసేన పార్టీ అండగా నిలబడడం వల్ల రేషన్ బియ్యం సరఫరా జరిగిందని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో బొడ్డు నాయుడు, గవర శ్రీను, రాడీ పెంటారావు, ప్రసాద్, మరియు ప్రజలు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత వైసీపీకి లేదు

## అనంతపురం సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యువశక్తి కార్యక్రమం ఎంతో విజయవంతం అయిన సందర్భంగా ఓర్వలేక అవాకులు చవాకులు పేలుతున్న వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులు వ్యక్తిగతంగా విమర్శించే అర్హత లేదు. ఈసారి వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు ఎన్నికల్లో ఎక్కడ ఓటమిపాలవుతారని భయంతో పవన్ కళ్యాణ్ పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. యువశక్తి కార్యక్రమం ద్వారా వంద మంది యువతి యువకులు వాళ్ల స్థానికంగా ఉండే సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకువచ్చి రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉన్నాయా అని అందరికీ అర్థమయ్యే విధంగా యువశక్తి కార్యక్రమం ద్వారా నిరూపితం అయింది. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారు. సినిమాల ద్వారా రోజుకి కోటి రూపాయలు సంపాదించే అవకాశం ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అవన్నీ వదులుకొని ప్రజలకి మంచి చేయాలని రాజకీయాల్లోకి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. వచ్చే 2024 ఎన్నికల్లో ఎక్కడ ప్రజలు అవగాహన ఏర్పడి వైసిపి పార్టీకి ఓటు వేయరు అని భయం పట్టుకొని జనసేన పార్టీని ఎలాగైనా అణగదొక్కాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అరకొరగా సంక్షేమ పథకాలు ఇస్తూ రాష్ట్రంలో మరే సమస్యలు లేవు అన్నట్లు ప్రజలను మభ్యపెడుతూ ఉన్నారు వైసీపీ వాళ్ళు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి లేదు గ్రామాలలో కనీస మౌలిక వసతులు కూడా లేవు ఈ వైసీపీ పాలనలో సామాన్య ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏ శాఖలో ఏమి ఉంటాయో కూడా తెలి యని మంత్రులు ఎంతసేపు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవి తం గురించి మాట్లాడటమే గాని ఆ శాఖకు సంబంధించి అభివృద్ధి చేద్దామనే ఆలోచన లేదు. వైసిపి మంత్రులకు ఏదైనా సమస్యలు చెప్పుకుం టే వారిపై వ్యక్తిగత కక్ష సాధి ంపు చర్యలకు పాల్పడుతు న్నారని సామాన్య ప్రజల పైన ఎంతసేపు సింగిల్ గా పోటీ చేస్తాం మేము అని అనటమే గాని ఎన్నిక ల్లో ఓట్లకు డబ్బులు మద్యం ఇవ్వము అనే మాటే మాట్లాడరు వైసిపి నేతలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల్లో మొదటి స్థానం అభివృద్ధితో లాస్ట్ స్థానం తీసుకొని వచ్చాయి ఈ వైసీపీ ప్రభుత్వం. ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా ప్రభుత్వం స్థాపి ంచి ప్రజలకు మంచి పరిపాలన అభివృద్ధి చేస్తామని తెలియజేస్తున్నామని తెలిపారు.

# హిందూస్తాన్ టైమ్స్ భవిష్యత్తు 100 నాయకుల జాబితాలో జనసేన నాయకులు వడ్లపట్ల సాయి శరత్‌కు చోటు




**ఏలూరు (జనస్వరం) :** భారతదేశ వ్యాప్తంగా హిందుస్తాన్ టైంస్, ఇతర మీడియా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో 2023 సంవత్సరానికి గానూ దేశంలో 100 మంది భవిష్యత్ నాయకులు జాబితాలో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి డా. వడ్లపట్ల సాయి శరత్ చోటు సంపాదించుకున్నారు. ఈ గుర్తింపు ఆయనలోని నాయకత్వ లక్షణాలకు, సమాజంలోని యువతను చైతన్య పరుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నందుకు గానూ వరించిందని జ్యూరీ తెలిపింది. గతంలో సాయి శరత్ కు ఐక్యరాజ్య సమితికి సంబంధించిన ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ నుండి ట్రాన్స్ఫర్మేషనల్ లీడర్షిప్‌లో గౌరవ డాక్టరేట్ వచ్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా జనసేన పార్టీలోని అలాగే ఏలూరు నగరం, దెందులూరు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు సాయి శరత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడానికే జీవో నెం1

## - పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 247వ రోజున 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ పల్లెపాలెం ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పవనన్న రథం వారాహి పై పర్యటనకు రానున్న పవన్ కళ్యాణ్ ని అడ్డుకోవడానికే వైసీపీ ప్రభుత్వం జీవో నెం 1 పేరుతో ఆపసోపాలు పడుతోందని అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఈ నెల 23 వరకు జీవో అమలును నిలుపుదల చేసి ప్రభుత్వ వాదనను వినిపించాలని చెప్తే ప్రభుత్వం ఆగమేఘాల మీద సుప్రీంకోర్టుకు వెళ్ళడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం చేత కూడా చీవాట్లు తింటేనే ఈ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందేమో అని అన్నారు. చీకటి జీవోని తెచ్చిన రెండు మూడు రోజుల్లోనే రాష్ట్రంలో ఏమి జరిగిందో అందరూ చూశారని, అధికార వైసీపీ నాయకులు ఇష్టప్రకారం బహిరంగ విన్యాసాలు వేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యలకు పోలీసులు, అధికార యంత్రాంగం పూనుకున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచేలా ఉన్నటువంటి ఈ జీవోని సుప్రీంకోర్టు ఏరకంగా సమర్థిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. వందలాది సలహాదారులలో ఏ సలహాదారుని ఆలోచనో ఇది అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా పవన్ కళ్యాణ్ ని అడ్డుకోలేరని, అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు చూస్తారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు.

# జనసైనికుడికి ఆర్థిక సాయం



**సత్తెనపల్లి, (జనస్వరం) :** గుండ్లపల్లి గ్రామం, జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి పిలుపుమేరకు ఆదివారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన జనసేనపార్టీ కార్యకర్త చెప్పరపు శ్రీనివాసరావుకు రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామంలో నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన ముందుంటానన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త పవన్ కళ్యాణ్ కోసం ఇష్టపడాలని గుండ్లపల్లి గ్రామంలో ఏ కార్యకర్తకైనా కష్టం వచ్చిందంటే అర్ధరాత్రి అయినా సరే నేను మీ అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమ్మిశెట్టి సాంబశివరావు, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, షేక్ రఫీ, తెలిపారు, ముప్పల మండలం అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, సత్తెనపల్లి రూరల్ మండలం నాదెండ్ల నాగేశ్వరరావు సత్తెనపల్లి జనసేనపార్టీ వీర మహిళలు నామాల పుష్పలత, అమ్మిశెట్టి శిరీష, గుండ్లపల్లి గ్రామం జనసేన పార్టీ నాయకులు ఉదారపు చినరాజు, ఏపూరి చిన్న రంగారావు, నక్క వెంకటేశ్వర్లు, ఎక్కల దేవి గాంధీ, షేక్ మస్తాన్ వలి, ఏపూరి నవీన్, వరికుటి కృష్ణ, దూదేకుల సైదు మస్తాన్, ఏపూరి హరీష్, షేక్ కాలేషావలి, దూదేకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆగడాలను అడ్డుకుంటాం : ఉమ్మడి అనంత జిల్లా జనసేన నాయకులు




**అనంతపురం (జనస్వరం) :** అధికార వైసిపి ఆగడాలను అడ్డుకుంటాం.. ప్రజా క్షేత్రంలో వైను.. మైను.. సాండ్ అక్రమాలపై ఉద్యమిస్తామని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి. వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం సప్తగిరి సర్కిల్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు జనసేన కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అధికార వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని చూస్తుంటే ఆ పార్టీ నేతల్లో భయం మొదలైందన్నారు. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సాధించామని.. అందులో భాగంగా బూత్ లెవెల్ నుంచి క్యాడర్ నిర్మిస్తామన్నారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యకర్తలే తమ పార్టీ బలమన్నారు. స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలు చేసి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ దురాహంకార ప్రభుత్వ మెడలో వంచాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించిన యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, తాడపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు దాసరి రామాంజనేయులు, కుమ్మర నాగేంద్ర, అబ్దుల్, కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవ రాయుడు, మణికంఠ, కిరణ్ కుమార్, రమణ, సిద్దు, మారేష్, జయమ్మ, బొంగరం శీన, నారాయణ స్వామి, విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, బాల్యం రాజేష్, శివ (పరిగి), కృష్ణమూర్తి, జనగాని మధు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 150 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



**చీపురుపల్లి, (జనస్వరం) :** చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండలం, శివరాం గ్రామంలో జనసేనపార్టీ అద్వర్యంలో సంక్రాంతి రోజున 150 కుటుంబాలకు దుప్పట్లు, పళ్ళు పంచడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా జనసేనపార్టీ తరుపున గ్రామంలోని పేదలకు దుప్పట్లు పంచడం ఆనందంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో జనసేనపార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులు అప్పలనాయుడు, సత్యనారాయ, గోళ్లబాబు, పైడితల్లి, సత్య, రాజారావు, అప్పలనాయుడు, దావీదు, లక్ష్మణరావు, రాజు, రామారావు, శివ, ఆసిరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం "పవనన్న ఆపన్న హస్తం"

## సోసియల్ రిఫార్మర్ భరత్

**ఆత్మకూరు (జనస్వరం) :** పేద కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడానికి, నిత్యావసర సరుకులు, దుస్తులు, మెడిసిన్స్ లాంటి అవసరాలు ఉన్న వారిని గుర్తించి సహాయం చేయడానికి " పవనన్న ఆపన్న హస్తం " అనే కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈరోజు అనంత సాగరం మండలంలోని మంగుపల్లి గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఇందులో టీమ్ సభ్యులు రవి ఉదయగిరి, కానగల శ్రీనివాస్, వాసు దేవ రెడ్డి, వేణు గుడిపాటి, నరసింహ రాయల్ ,శివ కుమార్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌ను జూదాంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్ మార్చేశారు

- సంక్రాంతి సంస్కృతి, సాంప్రదాయాలకు భిన్నంగా విష సంస్కృతులకు వ్యసనాలకు ఆంధ్రప్రదేశ్ నిలయంగా మార్చేశారు.
- సంక్రాంతి ముసుగులో సీఎం జగన్, సజ్జల, వైసిపి నాయకులు ప్రజల నుంచి వందల కోట్లు కొల్లగొట్టారు.
- ప్రతి బక్కరికి ఒక ప్యాకేజ్ సీఎంకు 50 శాతం సజ్జలకు 20 శాతం వైసీపీ నాయకులకు, పోలీస్, రెవిన్యూ కు 30 శాతం వాటాలు
- కత్తులు తగిలి మరణించిన రాజేష్ పద్మారావులవి ప్రభుత్వ హత్యలే



**విజయవాడ, (జనస్వరం) :** పాములు కాలువ దగ్గర హత్యల వరకు దారి తీసిన ఘటన పై పోలీసుల మౌనం దేనికి సంకేతమని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. మంగళవారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ని జూదాంధ్రప్రదేశ్ గా సీఎం జగన్ మార్చేశారని, సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా విష సంస్కృతులకు వ్యసనాలకు ఆంధ్రప్రదేశ్ నిలయంగా మార్చేశారని, సంక్రాంతి ముసుగులో సీఎం జగన్, సజ్జల, వైసిపి నాయకులు ప్రజల నుంచి వందల కోట్లు కొల్లగొట్టారని, కోడి పందాలు ముసుగులో బరులు చుట్టూ జరిగింది గుండాట, పేకాట, మూడుముక్కలాట, కోతాట లేఅని, ప్రతి బక్కరికి ఒక ప్యాకేజ్ అని, సీఎంకు 50 శాతం సజ్జలకు 20 శాతం వైసీపీ నాయకులకు, పోలీస్, రెవిన్యూకు 30 శాతం వాటాలు పంచుకున్నారని, రాష్ట్రంలో మద్యం ఏరులై పారిందని, జగన్మోహన్ రెడ్డి బ్రాండ్లన్నీ విచ్చలవిడిగా అమ్ముడుపోయాయని, వందల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి కాదని జగన్మోహన్ రెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి చేరాయని, డప్పు పిచ్చితో జగన్మోహన్ రెడ్డి ప్రజలను వ్యసనపరులను చేస్తున్నారని, రాష్ట్రంలో 32 లక్షల మంది నిరుద్యోగు యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక కోడి పందాల బరుల చుట్టూ గుండాట పేకాట మద్యం సిగరెట్లు గం జాయి అమ్ముకొని సంఘ వ్యతిరేక శక్తులుగా తయారవుతున్నారని, ప్రజలు పక్షాన ఉన్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు కేసులు పెడుతున్నారని, మరి సమా జాన్ని సర్వం నాశనం చేస్తున్న గుండాట పేకాట కోత ముక్కలపై ఎందుకు మౌనం వహించారో డిజిపి చెప్పాలని, ప్రతి ఒక్కరికి ఒక ప్యాకేజీ చొప్పు న అధికారులు, అధికార పార్టీ నేతలు వసూలు చేశారని, బరులు ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో పందాలు జోరుగా సాగాయని, కత్తులు తగిలి మరణించిన రాజేష్ పద్మారావు లవి ప్రభుత్వ హత్యలే అని, ఇక్క డ జీవో నెంబర్ వన్ పని చేయదా? అని, కోడి పందాల వద్ద గొడవలు హత్యలు వరకు దారి తీశా యని, మరి నిఘా వ్యవస్థ ఏమైందని, జగన్, సజ్జల ప్రమేయంతోనే ఇన్ని కోట్లు పందాలు ఆడారని, పాములు కాలువ దగ్గర హత్యల వరకు దారి తీసిన ఘటనపై పోలీసుల మౌనం దేనికి సంకేతమని, విజయవాడ పోలీసు కమిషనర్ దీనిపై స్పందిం చాలని మహేష్ డిమాండ్ చేశారు.

## కొండగట్టు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**తెలంగాణ, (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి వరంగల్ ఇంచార్జి సుమన్ ఆకుల ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొండగట్టు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. జనవరి 24న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు యాత్రకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నాయకులు మాజీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ చేతులమీదుగా చలో కొండగట్టు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం అయినా మాట్లాడుతూ, ఉమ్మ డి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు అంజన్నను దర్శించి ఆలయ సన్నిధిలో వారహి వాహనానికి పూజలు జరిపించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. అనంతరం తెలంగాణకు సంబందించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వ హించి రాబోయే రోజుల్లో తెలంగాణాలో పార్టీ అనుసరించే వ్యూహం, చేపట్ట బోయే కార్యక్రమాల గురించి చర్చించి దిశ నిర్దేశం చేస్తారు. కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవన్ కళ్యాణ్ యాత్రను విజయవంతం చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లపెల్లి క్రాంతికుమార్, వెళ్తూరి నగేష్, శేషాద్రి సందీప్, జన్ను ప్రవీణ్, సాయికిరణ్, రమేష్, అరుణ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గులు పోటీలు



**అల్లవరం, (జనస్వరం) :** బోడసకురు జై భీమ్ కాలనీలో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టి బత్తుల రాజబాబు పిలుపు మేరకు తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో సంక్రాంతి సందర్భంగా బోడసకురు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిక్కాల సతీష్, ఆకుల బుజ్జి,ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వర రావు, బల్లభాస్కరరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, అయిల నాగేశ్వర రావు, అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసుగంటి దుర్గారావు, నాగవరపు ఈశ్వరరావు, పొట్టుపోతు దుర్గారావు, సాపే ఏడుకొండలు, నేరేడుమిల్లి నాగరాజు, నాగబత్తుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండేపి జనసేన పోరాటానికి స్పందన

### మరమ్మత్తులు చేపడుతున్న ఆర్ అండ్ బి అధికారులు





**కొండేపి, (జనస్వరం) :** సింగరాయకొండ ట్రంకు రోడ్డు మోకాల్లోతు గుంటలు ఏర్పడి, నిత్యం రద్దీగా తిరిగే ట్రంకు రోడ్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు విషయంపై జనసేన పార్టీ పోరాటం చేసిన విషయం తెలిసిందే. అయితే జనసేన పార్టీ పోరాటానికి, స్పందించి సింగరాయకొండ ట్రంకు రోడ్డును మరమ్మతులు చేపడుతున్న ఆర్ అండ్ బి అధికారులకు జనసేన పార్టీ తరఫున ధన్య వాదాలు తెలియజేశారు. అంతేకాక జనసేన పార్టీ పోరాటంలో భాగంగా నిర సన కార్యక్రమాన్ని, చిత్రీకరించి, ప్రచురించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులకు పేరుపేరునా జనసేన పార్టీ నుండి ధన్యవాదాలు తెలిపారు. సింగరాయకొండ మండలంలో ప్రజల సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం చేసి పరిష్కార మార్గానికి ఎల్లవేళలు జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు.

## కొల్లాపూర్ నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన బరిలో ఉండబోతుంది

### జనసేన నాయకులు బైరపోగు సాంబశివుడు



**కొల్లాపూర్, (జనస్వరం) :** వీపనగండ్ల మండల కేంద్రంలో జనసేనపార్టీ కొల్లాపూర్ నియోజక వర్గం కో-ఆర్డినేటర్ భైరవ సాంబశివుడు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరపోగు సాంబశివుడు మాట్లాడుతూ గ్రామస్థాయికి మండల వ్యాప్తంగా తీసుకుపోయే కార్యాచరణ గురించి పార్టీ బలోపేతం గురించి కార్యకర్తలతోటి సమావేశంలో చర్చించారు గెలిచే విధంగా జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాన్ని ప్రజలకు చేరువయ్యే విధంగా కృషి చేయాలని నాయకులకు జనసేన పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ కాబట్టి ఈ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలకు చేరువే విధంగా పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం ప్రజలకు తెలిసే విధంగా గడప గడపకి పార్టీని విస్తరించాలని విస్తరించే విధంగా కార్యచరణ ఉండాలని ఆయన గుర్తు చేశారు. అలాగే వీపనగండ్ల మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పైన దృష్టి సారించి అవి పరిష్కరించే దిశగా మన భవిష్యత్తు కార్యాచరణ ఉండాలని దానికి తగిన సూచనలు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులని జనసేన పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా జనసేన పార్టీని ప్రజలకు చేరువ చేసే బాధ్యత పార్టీని కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని గుర్తు చేశారు. అదే విధంగా జనసేనపార్టీ కొల్లాపూర్ నియోజకవర్గంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా పార్టీ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు మీసాల విశాల్ కిరణ్, బాలకృష్ణ, శ్రీకాంత్, శివకృష్ణ, ఎజ్జు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజకవర్గంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**కొల్లాపూర్, (జనస్వరం) :** చిన్నంబాయి మండల కేంద్రంలో కొల్లాపూర్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ బైరపోగు సాంబశివుడు జనసేన పార్టీ కార్యకర్తలతో, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ చిన్నంబాయి మండలంలో అన్ని జిల్లాలకు విస్తరించాలని ప్రజా సమస్యల పైన కార్యకర్తలు జనసేనపార్టీ కార్యకర్తలు, జనసైనికులు దృష్టి పెట్టాలని ప్రజలకు చేరువయ్యే విధంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బలమైన ప్రత్యా మ్నాయంగా శక్తిగా ఎదగాలని అధ్యక్షగా కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని పార్టీని కాపాడుకొని బాధ్యత తమ పైన ఉంది కాబట్టి పవన్ కళ్యాణ్ అభిమానించే ప్రతి ఒక్కరు పైన ఉంది కాబట్టి ఈ పార్టీని ప్రజలకు సమస్యల పైన పోరాటం చేసే దిశగా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాన్ని, పార్టీ సిద్ధాంతాలని, పార్టీ లక్ష్యాలని ప్రజలకు మేలు అయ్యే విధంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేస్తున్న పనులని ప్రజలకు ఎంతైనా తెలియాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇవి ప్రజలకి చేరువ ఏ విధంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పనిచేసే రాబోయే రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలమైన పార్టీగా ప్రజల పార్టీగా బడుగు బలహీన వర్గాల పార్టీగా అన్ని వర్గాల ప్రజల పార్టీగా కొత్త తరానికి రాజకీయ వేదిక సృష్టించే పార్టీగా ప్రజల పార్టీగా ప్రజలు అనుకునే విధంగా కార్యక్రమం ఉండాలని ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బైరపోగు సాంబశివుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నబ్బాయి మండలం నాయకులు విద్యార్థి విభాగం జిల్లా నాయకులు తలారి కిరణ్ కుమార్, బాలరాజు, ఆంజనేయులు, బాలకృష్ణ, దశరథం పాల్గొన్నారు.

## వైసీపీ నేతల దాడిలో గాయపడ్డ వారిని పరామర్శించిన జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్ రావు

**ఆముదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గం బూర్జ మండలం మదనాపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు స్థానికంగా జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో స్థానిక వైసిపి కి చెందిన కొందరు దుండగులు వారిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం దాడిలో గాయపడ్డ గల్లంకి శ్రీనివాసరావు సావిత్రమ్మలను శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు గారు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించి దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ నేతల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు అధికార పార్టీ నాయకులు తరచూ ఇటువంటి భౌతిక దాడులకు దిగుతున్న పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. జనసేన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అలాగే దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.



# పవన్ కళ్యాణ్ తీసుకున్న ప్యాకేజీ కి నువ్వేనా బ్రోకర్, దళిత ద్రోహి నారాయణస్వామి : యుగంధర్ పొన్న

**గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ (జనస్వరం) :** పాల సముద్రం మండలం, వనదుర్గా పురంలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉద్దేశించి ఉపముఖ్య మంత్రి నారాయణ స్వామి మాట్లాడిన మాటలకు ప్రతిస్పం దనగా నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తీసుకున్న ప్యాకేజీ కి నువ్వేనా బ్రోకర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ద్రోహి నారాయణస్వామి అని, దళితులకు ఆయన చేసింది ఏమీ లేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన స్వేచ్ఛ ను, స్వతంత్రాన్ని అవకాశాన్ని, రిజర్వేషన్ను పూర్తిగా విని యోగించుకున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిని, సాటి సామా జిక వర్గానికి ఆయన చేసింది జీరో అని ఎద్దేవా చేసారు. నీది అవకాశవాద రాజకీయం అని, నీ కంటే చిన్న వయ స్సు ఉన్న ముఖ్యమంత్రిని కాళ్లు మొక్కి పదవి పొందిన నువ్వా పవన్ కళ్యాణ్ను విమర్శించేదని దుయ్య బట్టారు. నీకు పవన్ కళ్యాణ్కు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ క్యారెక్టర్ గురించి నువ్వు మాట్లాడటం హాస్యా స్పదంగా ఉందని, నీ క్యారెక్టర్ గురించి చెంగారెడ్డి మాటల్లో వింటే బాగుంటుం దని, అయన సహాయం తీసు కొని మరిచావని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఒక ఆధ్యాత్మిక కెరీర్ గైడ్ అని, ఒక నిబద్ధత, విజన్ ఉన్న నాయకులని తెలియజేసారు. అయన



విప్లవాత్మక యుగం వైపు నడిపించగల నాయకులని తెలి పారు. జీవితాన్ని అర్థవంతంగా ప్రయోజనకరంగా రూపొ ందించుకోవడానికి అవసరమైన విజ్ఞానాన్ని నింపుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, ఒక వ్యక్తిగా మన దేశానికి, ప్రపంచ స్థాయి ఆలోచనలు విజ్ఞానం నైపుణ్యం సమకూర్చే గొప్ప దార్శనికులని అభివర్ణించారు. కొన్ని కోట్ల మందిని ఒక్క లక్ష్యం వైపు నడిపించగల సమర్థులని తెలిపారు. మనిషిలో నిగూఢంగా ఉండే ఒక అంతర్గత ప్రతిభను వెలికి తీసి దానికి అనుగుణంగా జీవిత లక్ష్యాలను నిర్దేశిం చగలిగేటట్లు ఒకరికి ఒకరు పోటీ కాకుండా, అన్ని రంగా ల్లో యువత మేధో వనరుల కోసం ఎదురుచూసే పరిస్థితి ని పవన్ కళ్యాణ్ తీసుకొస్తారని అన్నారు. సంప్రదాయ పద్ధతిలో కాకుండా సామర్థ్యం, శీలం ఆధారంగా అభ్యర్థు లను ఎన్నుకునే పరిణితి, సంస్కృతిని తీసుకొస్తారని చెప్పా రు. భవిష్యత్తులో డబ్బు రాయితీల ప్రభావంతో ఓటు వేసే వారి సంఖ్య శాతం తగ్గి సత్తా, సమర్థత, నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకునే కొత్త తరాన్ని పవన్ కళ్యాణ్ తీసుకొ స్తారని తెలిపారు. ఏది ఏమైనా రకరకాల స్కీములతో ఓటు బ్యాంకు సృష్టించుకునే బదులు భవిష్యత్తు తరాలకు మేలు చేసే సంస్కరణలతో, అభివృద్ధితో ప్రజల మనసులను దోచుకునే రోజును పవన్ కళ్యాణ్ తీసుకొస్తారని తెలియ జేసారు. పవన్ కళ్యాణ్ ఈసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, ఈ నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరడం తథ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత సంపన్నమైన, శక్తివంతమైన రాష్ట్రంగా ఆవిర్భ వింప చేసి, భారతదేశానికి, ఈ ప్రపంచానికి ఒక మార్గద ర్శకంగా నిలబెడతారని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి వట్టి మాటలు కట్టిపెట్టి, గట్టి మేలు తలపెట్టవోయ్ అనే గురజాడ అప్పారావు సూక్తిని తెలియజేస్తూ, పాలసముద్రం మండలంలో వెంగళరాజు కుప్పం వద్ద ఉన్న బ్రిడ్జిమీద నిత్యం రాకపోకల వల్ల ప్రమాదానికి గురై ఉన్నదని, దీని స్థానంలో కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. గంగాధర నెల్లూరు మండలం బ్రిడ్జని వెడల్పు చేయ వలసిన ఆవశ్యకత ఉందని, సంవత్సరాలుగా ఎంతోమంది ఆ బ్రిడ్జి మీద యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగిందని, దీనికోసం ఒక కొత్త ప్రపోజల్ తయారుచేసి వెడల్పు చేయ వలసిందిగా డిమాండ్ చేశారు. కార్వేటి నగరం మండలం కృష్ణాపురం జలాశయాన్ని జై కా నిధులు పుష్కలంగా ఉన్నా, నాసిరకం పనులతో నాశనం చేసి, ఇంకా పూర్తి కాని పరిస్థితుల్లో ఉంటే, దానిని పట్టించుకోకుండా ఉండ టం నీ అసమర్ధతకు నిదర్శనమని, మంచి సప్లై ఛానల్ ఏర్పాటు చేసి దీనిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వెదురుకుప్పం మండలంలో పచ్చికాపల్లం నుండి కార్వేటి నగరం వరకు, పచ్చికాపల్లం నుండి వయా వెదురుకుప్పం మీదుగా కొత్తపల్లి మిట్ట వరకు రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా చేసి, యుద్ధ ప్రాతిపదికన చేయాలనీ డిమా ండ్ చేశారు. పెనుమూరు మండలంలో భూ కబ్జాలను అరికట్టి, ప్రత్యేక అధికారులతో కూడిన ఒక కమిటీని వేసి సమగ్ర సర్వే నిర్వహించి భూ బకాసురులను వదిలిపెట్ట కుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి, రెవెన్యూ వ్యవస్థ ను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది ఒక ప్రజా ప్రతినిధిగా చేయవలసిన పని అని, అంతేగాని అనవసర మైన మాటలు మాట్లాడటం ద్వారా అది అజ్ఞానానికి దారి తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు లతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ఉపాధ్య క్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి చంద్ర మౌళి, ఎస్ఆర్ పురం మండల ఐటి కోఆర్డినేటర్ ముర గేష్, శ్రీకాంత్ రాజు, మండల కార్యదర్శి ఆనంద్, సాయి పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి మండలంలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళతాం

### జనసేన నాయకులు బైరపోగు సాంబ శివుడు

**కొల్లాపూర్, (జనస్వరం) :** కొల్లాపూర్ నియోజక వర్గము, పెంట్లవెల్లి మండలంలో జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కొల్లాపూర్ నియోజక వర్గ కోఆర్డినేటర్ బైరపోగు సాంబ శివుడు హాజరై మండల పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామినీ దర్శిం చుకొవడం జరిగింది. అనంతరం కార్యకర్తలకు జనసేన పార్టీ బలోపేతం పట్ల దిశ నిర్దేశం చేశారు. పెంటవెల్లి మండలంలో ప్రజల సమస్యలను పరిష్క రించే భావంగా జనసేన పార్టీ కార్యకర్తలను పని చేసి కాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేసే ముందుకు తీసుకెళ్లే విధంగా జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజ లకు పార్టీ సిద్ధాంతాలను, జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందు తరానికి ఉన్న పార్టీ జనసేన పార్టీ రాజకీయ తెలియజేయడంలో కీలక




పాత్ర పోషించాలి అని కార్యకర్తలు అలాగే పార్టీ ఉద్దేశాన్ని పార్టీ ఆవిర్భవించిన అప్పటినుంచి పార్టీ ఐడియాలజీని ముందుకు తీసుకెళుతున్న అనేక సం దర్భాల్లో పెంట్లవెల్లి మండల కేంద్రంలో కార్యక్ర మం చేయడం జరిగింది అలాగే ప్రజల సమస్యల ను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజల సమస్య లను పక్కనపెట్టి రాజకీయ ఎత్తుగడ్డలతోటి రాజకీ యం లబ్దికోసం కేవలం రాజకీయ లబ్ధి కోసం పని చేస్తూ ముందుకు వెళ్తున్న రాజకీయ పార్టీలను ప్రజ ల ద్వారా పొందబెట్టే విధంగా కార్యచరణ ఉం డాలి. ఆ దిశగా ఇలాంటి రాజకీయ వ్యవస్థను రాజ కీయ పార్టీలను ప్రజల నుంచి దూరం చేసే విధం గా ప్రజలకు దగ్గరై ప్రజా పాలన ప్రజలు కోరుకునే విధంగా ఉండే పార్టీ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కాబట్టి పెంట్లవెల్లి మండల కేంద్రం లో ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో భైరపోగు సాంబశివుడు జనసేన పార్టీ కార్యకర్తలతో పెంట్లవెల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశం లో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసగించారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నాగరాజు, ఎజ్జు, ఆంజనే యులు, రెడ్డిరవి, రెడ్డి, రమేష్, భూపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ అంటే వైసీపీకి భయం పట్టుకుంది

### జనసేన నాయకులు సయ్యద్ నాగుర్ వలి




**నకరికల్లు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అంటే వైసీపీకి భయం పట్టుకుందని జనసేన పార్టీ నకరికల్లు మండల వైస్ ప్రెసిడెంట్ సయ్య ద్ నాగుర్ వలి అన్నారు. బుధవారం నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపే తానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుం దని తెలిపారు. జనసైనికులే పార్టీకి బలమని, క్షేత్ర స్థాయిలో పార్టీ బలో పేతంపై ప్రత్యేక దృష్టి పెట్టి బూత్ లెవెల్ నుంచి కేడర్ నిర్మి స్తామని తెలిపారు. అలాగే వైసీపీ ఆగడాలను అడ్డుకుంటామని, ప్రజా క్షేత్రంలో వైన్.. మైన్,, ఇసుక అక్రమాలపై ఉద్యమిస్తామని తెలిపారు.

# ముగ్గులపోటీ విజేతలకి బహూమతులు అందజేసిన తదేకం ఫౌండేషన్ నిర్వాహకులు



**జగ్గంపేట, (జనస్వరం) :** సాంప్రదాయ క్రీడల్లో భాగంగా తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం ద్వారా పల్లెల్లో సాంస్కృతి సాంప్రదాయ క్రీడల ద్వారా ముందు తరాలకు మన సంస్కృతిని అందించే విధంగా తోడ్పడుతుందని తదేకం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ మాధవి లత అన్నారు. జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో జనసేన నాయకులు బీడీల రాజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముగ్గులపోటీ విజేతలకు పట్టుచీర లు తదేకం ఫౌండేషన్ సౌత్ రీజియన్ కో ఆర్డినేటర్ మండలపు మాధవి లత యార్లగడ్డ సాయి సుధా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ చల్లా లక్ష్మి, కడలి ఈశ్వరి జనసేనపార్టీ తూర్పుగోదా వరి జిల్లా కార్యధర్శి బుదిరెడ్డి శ్రీని వాస్, సమ్యుక్త కార్య ధర్శి స్వామిని మణి భాస్కర్(బాలు) ముఖ్య అధిదులుగా పాల్గొని విజేత లకు బహూమతుల అందజేసారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి దువ్వాడ కరుణ రెండవ బహుమతి బండారు రాణి మూడవ బహుమతి బీడీల రమ్యకుమారి స్పెషల్ బహుమతు లుగా ఉరమళ్ళ అనూష, బండారు భారతి దేవిలకు డ్రెస్ మెటీరియల్స్ అందజేసారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న గంటా కరుణ కుటుంబా నికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులు దానితో పాటు మూడు నెలల పాటు ప్రతి నెల రూ.2000లు చప్పున మందుల ఖర్చులకు సాయం చేసారు. జనసేనపార్టీ నియోజక వర్గ నాయకులు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండలా ధ్యక్షులు ఉలిసి అయిరాజు, కడలి శివ, జానకి మణికంఠ, మేకా జాను మర్రిపాక గ్రామ జనసేన నాయకులు గ్రామ పెద్దలు, మహిళలు, యువత తో పాటు గ్రామ పిల్లలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు సాయిబాబా జయంతి

### - సాయిబాబా పేరు మీద స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభించిన తనయుడు

**అమలాపురం, (జనస్వరం) :** న్యూ గ్రూప్ అధినేత, మాజీ ఏఎంసి డైరె క్టర్, శ్రీదేవి ఆలయ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు, అమలాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దివంగత పిండి సాయిబాబా 60వ జయంతి కార్యక్రమం అమలాపురం ప్రెస్ క్లబ్ లో సాయిబాబా కుమారుడు పిండి రాజా అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి సత్య నారాయణ దివంగత సాయిబాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దివంగత సాయిబాబా రాజకీయాల్లోనే కాకుండా నిజ



జీవితంలో కూడా ఎందరికో ప్రేమ మానవత్వం ఆప్యాయత తో విశిష్ట సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని ఆయన జ్ఞాపకాలు ఎన్న డూ మరువలేనివని, ఆయనను ఆద ర్శం తీసుకోవాల్సిన అవసరం ఉం దని, అయన పేరుతో తనయుడు రాజా ఏర్పాటు చేసిన ట్రస్ట్ (సంస్థ) అభినందనీయమన్నారు. అనంతరం మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిక్కాల వినాయకరావు (గణేష్), వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు సంసాని బుల్లినాని, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, తనయుడు పిండి రాజాతో ట్రస్ట్కు సంబంధిం చిన పోస్టర్ లను ఆవిష్కరించారు, అదేవిధంగా బుద్ధాల నాగరత్న బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు ప్రారంభిం చారు. అదే విధంగా అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్ లు మట్టపర్తి నాగేంద్ర, మట్టపర్తి మురళీకృష్ణ, గొవ్వాల రాజేష్, చిత్రా పు రామకృష్ణ, ఆశెట్టి ఆదిబాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలీ మాటలు బాధించాయి

### నకరికల్లు మండల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి




**నకరికల్లు, (జనస్వరం) :** జగన్ ఆదేశిస్తే పవన్ కల్యాణ్ పై పోటీకి సిద్దమన్న వైసీపీ నాయకులు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు అలీ మాటలు బాధించాయని జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అలీ స్థాయి మించి మాట్లాడటం సరికాదని, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పట్ల ఎంతో ఆరాధన, అభిమానం చూపిన మీకు జనసైనికులు కూడా మిమ్మల్ని ఆదరిం చారు. ఇప్పుడు వైసీపీలో చేరి పవన్ కళ్యాణ్ పై పోటీ చేస్తానని చెప్పడం విడ్డూ రంగా ఉందని, పవన్ కళ్యాణ్ పై వైసీపీ అధ్యక్షులు జగన్ పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. స్థాయికి మించి కామెడీ డైలాగులు మాట్లాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

### చెట్టే సుభాషిణి ఆధ్వర్యంలో
## "జన చైతన్య భరోసా యాత్ర"




**తాళ్ళపూడి (జనస్వరం) :** వేగేశ్వరపురం, అన్నదేవరపేట గ్రామంలో జనసేన వీర మహిళ చెట్టే సుభాషిణి ఆధ్వర్యంలో "జన చైతన్య భరోసా యాత్ర" జరిగింది. ఆమె మాట్లాడుతూ ఇంటింటికీ జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన కార్యకర్తలు, పార్టీ నాయకులతో కలసి, ప్రజల సమస్యలు తెలుసుకొని, పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన సిద్దాంతాలను ప్రజలకు వివరించామన్నారు. వైసీపీ పార్టీ చేసే మోసాలను, అన్యాయాలను, అదేవిధంగా వైసీపీ పార్టీ వారు పథకాల పేరుతో ప్రజలను మోసం చేసే విధానాన్ని ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరిచే విధంగా ఈ యాత్ర కొనసాగిందన్నారు. జనసేన క్యాలండర్‌లను, పేదవారికి, వృద్దులకు దుప్పట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.




ఏపీలో బ్రతుకు తెరువు దొరకక, ఊళ్లకు ఊళ్లే వలస పోతున్న వైనం!!

# కొల్లాపూర్ నియోజకవర్గ బరిలో ఉండబోతుంది

### జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ భైరపోగు సాంబశివుడు



**కొల్లాపూర్ (జనస్వరం) :** నియోజక వర్గ ప్రజల సమస్యల పైన దృష్టి సారించి గడపగడపకి జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాన్ని ప్రతి గడపగడపకి తీసుకెళ్లే విధంగా జనసేన పార్టీ కార్యకర్తలు పని చేయాలని భైరపోగు సాంబ శివుడు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తరపున ప్రజల పక్షాన పోరాడి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రతి ఒక్క అభిమాని జనసైనికుడు ప్రతి గడపకి తిరగాలని ఆ దిశగా పనిచేస్తూ ముందుకు సాగే విధంగా కార్యక్రమం రూపొందించుకొని కొల్లాపూర్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జనసేన జెండా ఎగిరే విధంగా ముందుకెళ్లాలని కోరారు. ఈ ప్రభుత్వాలు చేస్తున్న అక్రమాలను అన్యాయాలను దాడులను వ్యతిరేకిస్తూ ప్రజలను ప్రభావితం చేస్తూ మహనీయులు మార్గాన్ని చూపుతూ అధికార దిశగా అడుగులు వేయాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానన్నారు. ఈ సందర్భంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారి అవసరమెంతైనా ఉంది అని ప్రజలకి పార్టీని దగ్గర చేయడమే మన అంతిమ లక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొల్లాపూర్ నియోజక వర్గమే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ బలమైన శక్తిగా బలమైన ప్రభావం చూపబోతుందని ఆయన తెలియజేశారు. పవన్ కళ్యాణ్ జన సేన పార్టీని స్థాపించింది కేవలం రాజకీయంగా వెనుకబాటుకు గురైన సమాజానికి ప్రజలను ఏకం చేస్తూ రాజకీయాల వైపు రాజ్యాధికారం దిశగా నడిపించడం కోసమే ఆయన జన సేన పార్టీని స్థాపించి ఆ దిశగా అహర్నిశలు కష్టపడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో దూసుకుపోతున్నారు. వచ్చే ఎన్నికలకు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ భైరపోగు సాంబశివుడు గారు కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల నాయకులు తల్లారి మల్లేష్, బత్తిని బాలు, రాఘవేందర్, సుల్తాన్ గిరి ప్రసాద్, విజయ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా వీరమహిళ విభాగం : రీజినల్ కోఆర్డినేటర్ వనజ



**చిత్తూరు (జనస్వరం) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో మొట్ట మెదటి నియోజకవర్గ స్థాయి వీర మహిళా సదస్సు గంగాధర నెల్లూరు నియోజక వర్గం, కార్వేటి నగరం మండలం సుద్ద గుంట గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా, రాయల సీమ వీర మహిళా విభాగం.రీజినల్ కోఆర్డినేటర్, ఆకుల వనజ, ,స్టేట్ సెక్రటరీ ఆకేపాటి సుభాషిణి, చిత్తూరు జిల్లా లీగల్ కమిటీ ఉపాధక్షురాలు శ్యామల, తిరుపతి పట్టణ కార్యదర్శి లక్ష్మి, సీనియర్ నాయకురాలు తోట జయంతమ్మ, కత్తుల. లతాదేవి, పుష్ప విజయరెడ్డి, నవ్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ ఆకుల వనజ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని రాజ కీయాల్లో మహిళలు చురుకైన పాత్ర పోషించాలని, పూర్వీకుల అడుగు జాడల్లో మహిళ లు ప్రేరణ పొందాలని, ఎందుకు జనసేనలో మహిళలకు తగిన ప్రోత్సాహం అందిస్తా మని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి శుద్ధగంట గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, నియోజకవర్గంలోని 255 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని శపథం చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మక్కిపోయిన బియ్యం బదులు ప్రతి రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళకు 2500 నుండి 3500 వరకు ఇవ్వడం జరుగుతుందని, సంవత్సరానికి ఆరు గ్యాస్ బండలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందని తెలిపారు. చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు కంచి శ్యామల మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు జనసేన కృషి చేస్తుందని, మహిళలకు ఇబ్బందులు ఎదురైతే జిల్లా న్యాయవిభాగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. సీనియర్ నాయకురాలు తోట జయంతి మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. సీనియర్ నాయకులు విజయ రెడ్డి మాట్లాడుతూ జగనన్న కన్నా పవన్ అన్న మిన్న అని తెలిపారు. శర్మ మాట్లాడుతూ మీరందరూ గాజు గ్లాసు మీద గుద్దితే, ఫ్యాన్ విరిగి కింద పడాలని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సేవా దృక్పథం నచ్చి, జనసేన పార్టీ సిద్ధాంతాలను మెచ్చి, పాలసముద్రం మండలానికి చెందిన రేవతి జనసేన పార్టీ లో చేరారు. వీర మహిళా విభాగం దుశ్యాలువ కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, సెల్వి, లోకేష్ పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, ఎస్ఆర్ పురం మండల సీనియర్ నాయకులు సుధాకర్, వెదురుకుప్పం మండల సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు మండల్ ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం టౌన్ కమిటీ నాయకులు శేఖర్ రెడ్డి, చంద్ర, జనసైనికులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## 250 రోజుకి చేరిన పవనన్న ప్రజాబాట



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 249వ రోజున 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీ ఇస్మాయిల్ పేట ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో ఒక్క రోజు కూడా ఆటంకం లేకుండా పవనన్న ప్రజాబాట కార్యక్రమం 250వ రోజుకి చేరుకోనుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది పవన్ కళ్యాణ్ గారి పట్ల ప్రజలు ఎంత ఆదరాభిమానాలతో ఉన్నారో చెప్పేందుకు చిహ్నం అని అన్నారు. ఒక ప్రక్క సీఎం జగన్ రెడ్డి గారు తమ వైసీపీ ప్రభుత్వ ఎమ్మెల్యేలకు గడపగడపకు పోండని చిలక్కి చెప్పినట్టు చెప్తున్నా కూడా ఎక్కుడా కూడా పట్టుమని పది రోజులు కూడా ఏకధాటిగా ఆ కార్యక్రమం జరిగిన జాడే లేదన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేక ఉన్నారని అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి చూపని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కూడా ప్రజల్లో తమ మందిమార్బలాన్ని, పోలీసుల్ని వెంటేసుకుంటే కానీ తిరగలేని పరిస్థితి అని, ప్రస్తుతం నియోజకవర్గంలో కుక్కలు చింపిన విస్తరి మాదిరి వైసీపీ పార్టీ పరిస్థితి తయారైందని, కానీ ప్రజల అండదండలు, అపూర్వ ఆదరణతో జనసేన పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో, నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలవబోయేది తామేనని, అంతటి ఆత్మవిశ్వాసాన్ని పవనన్న ప్రజాబాట తమలో నింపిందన్నారు. 250వ రోజు కార్యక్రమాలు 54వ డివిజన్లో కార్యక్రమంలో భాగంగా జరుగుతాయని, సైనికుడి ఇంటికి సేవకుడు పేరుతో జనసేన పార్టీ కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి సాధకబాధకాలు కూడా తెలుసుకునే కార్యక్రమం కూడా మొదలుకానుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన రైతు కూలీలను పరామర్శించిన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

**పొన్నూరు (జనస్వరం) :** పెడకాకని మండలం, ఉప్పలపాడు గ్రామంలో పొలం పనికి వచ్చిన వ్యవసాయ కూలీలు పొలములో గుళికలు మందులు చల్లుతూ ఉన్న సందర్భంలో ఆ మందుల ప్రభావంతో 20 మంది రైతు కూలిలు అస్వస్థకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు హుటాహుటిన వారి గురుంచి పూర్తి సమాచారం మండల అధ్యక్షులు వీరేళ్ల వెంకటేశ్వరరావుని అడిగి తెలుసుకొని వెంటనే కొత్తపేటలో ఉన్న శ్రావణి హాస్పిటల్ కి వెళ్లి ఆ ప్రమాదానికి గురైన రైతు కూలీలను, వారి కుటుంబ అభ్యులను కలిసి వారిని పరామర్శించడం జరిగింది. అలాగే వీరి ఆరోగ్యం గురించి డాక్టర్ని సంప్రదించి వారికి పూర్తి వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, నారదాసు రామచంద్ర ప్రసాద్, శిఖా బాలు, త్రినాథ్, సతీష్, మధు లాల్, తుమ్మల నరసింహారావు, పల్లెంపాటి రమేష్, విన్నకోట సుబ్రహ్మణ్యం, యాలం రమేష్, సోమిశెట్టి పాండు, మహేష్, సూరి, గంగిశెట్టి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

